క్లుప్తంగా

పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు



నరసన్నపాలెంలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

లింగపాలెం: ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆదర్శవంతమైన పాలన కొనసాగిస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. లింగపాలెం మండలం నరసన్నపాలెం సచివాలయంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం ఎమ్మెల్యే ఎలీజా, మండల వైఎస్సార్ సీపీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావుతో కలిసి నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలను వివరించి, వారి సమస్యలు అడిగి తెలుకున్నారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ కుప్పాల రామకృష్ణ, ముత్యాల రాధకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు తాడేపల్లి శాంతరావు, సీహెచ్ శివాజీ, మండలపు నరిశింహరావు, కర్లపూడి ఆనంద్,యలమంచిలి సత్తిబాబు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



దొరమామిడిలో పథకాల లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నట్టు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. శుక్రవారం దొరమామిడిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి బాలరాజు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతీ ఇంటికీ మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ కుక్కల వరలక్ష్మి, సర్పంచ్ తెల్లం రాముడు, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, చింతలపూడి వెంకట నారాయణ, కాలింగి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు కొయ్యలగూడెంలో గడపగడపకు ..

కొయ్యలగూడెం: గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం శనివారం కొయ్యలగూడెం ఆర్టిజన్ కాంప్లెక్స్ ఏరియాలో నిర్వహిస్తున్నట్టు వైసీపీ పట్టణ కన్వీనర్ సంకుకొండ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ముందుగా నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీని ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు గడపగడపకు కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు.

నేడు తిమ్మక్కపాలెంలో గడపగడపకు..

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం తిమ్మక్కపాలెంలో నిర్వహించనున్నట్టు మండల వైసీపీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు నరసన్నపాలెంలో చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పర్యటిస్తారని వెంకటేశ్వరావు తెలిపారు.

మంత్రిని కలిసిన గూటాల వైఎస్సార్ సీపీ నాయకులు

పోలవరం రూరల్: పోలవరం మండలం గూటాలలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని గూటాల వైసీపీ నాయకులు కోరారు. శుక్రవారం దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను తాడేపల్లిగూడెంలోని క్యాంపు కార్యాలయంలో వారు మర్యాదపూర్వకంగా కలుసుకుని, ఆలయ పునర్నిర్మాణ విషయాన్ని వివరించి నిధులు మంజూరు చేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రజుమంలో ప్రాంతీయ సహకార బ్యాంక్ అధ్యక్షులు సుంకర అంజిబాబు, జల్లేపల్లి శివరామకృష్ణ, మహంది అబ్బులు, సింహాద్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూకాలమ్మ ఆలయాభివృద్ధికి విరాళం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం శ్రీచక్ర సహిత నూకాలమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ, రామలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మ వారి వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ ప్రసాద వితరణ, ఆలయ అభివృద్ధికి మట్టా కేశవరావు, నాగపద్మావతి దంపతులు రూ 25,116 విరాళంగా అందజేసినట్లు తెలిపారు. దాత కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

అంబేడ్కర్ జీవితం అందరికీ ఆదర్శం



ముప్పినవారిగూడెంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు



పంగిడిగూడెంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే తలారి

ద్వారకాతిరుమల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. పంగిడిగూడెంలో శుక్రవారం నిర్వహించిన 132వ అంబేడ్కర్ జయంత్యుత్సవంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా వారు ప్రధాన కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంబేడ్కర్ అడుగు జాడల్లో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని అన్నారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ సభ్యుడు చిగురుపల్లి శామ్యూల్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, బొండాడ వెంకన్నబాబు, గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి యోహాను, జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఝాన్సీ రాణి, డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, మానుకొండ శ్రీనివాసరావు, చిన్నం భాస్కరరావు, దీపల్లి సురేష్, కొదమ కిషోర్, తైదల పవన్‌కుమార్, అమర్తల పృధ్వీ, గోటూరి నితిన్, గోగులమూడి సోమయ్య, నల్లమెల్లి ప్రమోద్, మనెల్లి రత్నరాజు, దాసరి శ్రావణ్‌కుమార్, తైదల బంపి, దళిత సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన

బుట్టాయగూడెం: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలోని ముప్పినవారిగూడెంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ కుక్కల వరలక్ష్మి, సర్పంచ్ తెల్లం వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరేటి సత్యనారాయణ, కారం రమణ, నిట్టా చిట్టిబాబు, చీమల శ్రీను, కొదం కడియ్య, తెల్లం సింహాచలం, చిక్కాల దుర్గాప్రసాద్, ఎస్సై ఎం. జయబాబు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో..

బుట్టాయగూడెం: బీఆర్ అంబేడ్కర్ జయంత్యుత్సవాలు బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం. శ్రీహరి, ఎస్సై ఎం. జయబాబు, ఏటీఏ రాష్ట్ర నాయకులు జలగం రాంబాబు, ఏఎస్‌పీ నాయకులు, అంబేడ్కర్ యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు. రాజీవ్ నగర్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో కోరం దుర్గారావు, శిఖామణి, కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు. జీలుగుమిల్లి మండలం దర్భగూడెంలో పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ అధ్యక్షుడు కొల్లూరి రాంబాబు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ ఉషా రాణి, ఎంపీటీసీ సభ్యులు సురేష్, సుధారాణి అంబేడ్కర్ యువజన సంఘ నాయకులు కుమ్మరపల్లి ప్రకాష్, ఫిలిం సూరయ్య, గుర్రం రామారావు, సత్తయ్య, గుర్రం సుధాకర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వేలేరుపాడులో..

వేలేరుపాడు: అంబేడ్కర్ జయంత్యువాలు వేలేరుపాడు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేలేరుపాడు ఎస్సై శ్రీను, జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, వైస్ ఎంపీపీ కేసగాని వెంకటేశ్వరమ్మ, దళిత సంఘం నాయకులు మాచర్ల హరిబాబు, బుడిపిటి జాన్‌బాబు, వైసీపీ మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాసగౌడ్, కామినేని వెంకటేశ్వరావు, కొలూరి సత్తిరాజు పాల్గొన్నారు.

తడికలపూడిలో..

కామవరపుకోట: మండలంలోని తడికలపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ పాల్గొన్నారు. కొత్తూరు, తాడిచర్ల, వీరిశెట్టిగూడెం, కొండగూడెంలో అంబేడ్కర్ యువజన సంఘ సభ్యులు అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు.

చింతలపూడి మండలంలో..

చింతలపూడి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ డా బి.రాంబాబు నాయక్, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో బోయగూడెంలో అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు. పాత చింతలపూడి, సమ్మెటవారిగూడెం, మల్లాయగూడెం, సుప్రింపేటలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్‌లోని అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే వీఆర్ ఎలీజాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాత బస్టాండ్ సెంటర్‌లో జైభీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా, వైసీపీ నేతలు, సొసైటీ అధ్యక్షుడు ఆతుకూరి సుబ్బారావు, ఆస్కార్, కాకర్ల సత్యనారాయణ, కె నాగేశ్వరరావు,నగర పంచాయతీ కమిషనర్ ఎస్ రాంబాబు, బండి ఆశీర్వాదం, వైసీపీ నాయకులు ఎం ఇమ్మానియేలు, ఎస్‌కాంతారావు, జైపాల్, ఎం దిలీప్, వెంపా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసపురం సచివాలయంలో..

జంగారెడ్డిగూడెం రూరల్: శ్రీనివాసపురం సచివాలయంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. లక్కవరంలో ఎంపీపీ కొదమ జ్యోతి, సర్పంచ్ గెల్లా వెంకట రమణ, వేగవరంలో సర్పంచ్ లక్కాబత్తుల నాగరాజు, కేతవరంలో వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, చల్లవారిగూడెంలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కంపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గొల్లమండల శ్రీనివాసరావు, సర్పంచ్ పారేపల్లి నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

పోలవరం మండలంలో..

పోలవరం రూరల్: పోలవరం మండలంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంత్యుత్సవాల్లో వైసీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, జెడ్పీటీసీ కలుం హేమకుమారి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బుగ్గా మురళీకృష్ణ, తహసీల్దార్ బి.సుమతి, ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్, కొత్తపట్టిసీమ సర్పంచ్ మైగాపుల విజయదుర్గ, పోలవరం సర్పంచ్ పాడుం పుష్ప, సొబ్బన మోహన్, జె.అనిల్‌కుమార్, సొబ్బన ఆనంద్, బొరగం వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

టి.నరసాపురం మండలంలో..

టి.నరసాపురం: టి.నరసాపురం ప్రధాన సెంటర్‌లో, చిన గుర్వాయిగూడెం వద్ద అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆదర్శనీయుడు అంబేడ్కర్

లింగపాలెం: డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ దేశానికి దశ దిశ నిర్దేశాలు చూపించిన మార్గదర్శి అని జెడ్పీటీసీ వద్లాని హరినాథ్‌రాజు అన్నారు. అంబేడ్కర్ జయంత్యుత్సవాలు శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. ధర్మాజీగూడెం, లింగపాలెంలో జెడ్పీటీసీ వద్లాని హరినాథ్‌రాజు పాల్గొన్నారు. అంబేడ్కర్ జయంత్యుత్సవంలో సర్పంచ్‌లు కొత్తూరి మౌనిక, తగరం హేమలత, తాడేపల్లి శాంతరావు, మండల వైస్ ఎంపీపీ మట్టా సురేష్, ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ ఉప్పలపాటివరప్రసాద్, మండల వైసీపీ అధ్యక్షుడు కొఠారి మోహనరావు పాల్గొన్నారు.

కుక్కునూరు మండలంలో..

కుక్కునూరు: అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు రాయి రవి ఆధ్వర్యంలో కుక్కునూరులో శుక్రవారం అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు. గ్రంథాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ ఫెల్లోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత బొక్కే వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు ,వైస్ ఎంపీపీ గాడిద రామచంద్రం, రాయి రవి, గంజి రాజేష్, రాయి సత్యనారాయణ, వర్సా నాగేశ్వరావు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి అంబేడ్కర్



రాజవరం సచివాలయంలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు



తడికలపూడిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కొయ్యలగూడెం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచ మేధావి అని జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంత్యుత్సవాలు రాజవరంలో పంచాయతీ సర్పంచ్ ఏలేటి చిన్నతుక్కయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీరాజ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ గంజిమాల రామారావు, ఫుడ్ కమిషన్ సభ్యుడు గంజిమాల దేవి పూల పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. సరిపల్లిలో అంబేడ్కర్ జయంత్యుత్సవాల్లో పోలవరం ప్రాజెక్టు కుడి కాలువ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, ఎంపీడీవో కేఆర్‌ఎస్ కృష్ణ ప్రసాద్, సర్పంచ్ టి.గోపి పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

కామవరపుకోట: అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని శ్రీ వీరభద్ర హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కామవరపుకోట శివారు పాతూరులో వృద్ధులకు వికలాంగులకు భోజనం పంపిణీ చేశారు. మాటూరు మురళి, వడ్లమూడి జగదీష్, అంబేడ్కర్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మహనీయుడు అంబేడ్కర్



జంగారెడ్డిగూడెం వైసీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు



జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అన్నారు. జంగారెడ్డిగూడెం వైసీపీ కార్యాలయంలో పార్టీ పట్టణాధ్యక్షుడు పీపీఎస్ చంద్రరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంత్యుత్సం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజియన్ చైర్ పర్సన్ వందనపు సాయి బాల పద్మ తదితరులు పాల్గొన్నారు. 8వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, మేడవరపు విద్యాసాగర్, బీవీఆర్ చౌదరి, మండవల్లి విజయసారధి, పోల్నాటి బాబ్జి, వందనపు సాయిబాల పద్మ, పీపీఎస్ చంద్రరావు, పడమట గిరిబాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, బత్తిన చిన్న, షేక్ అమీర్, నూలు సాయిజ్యోతి, చింత అనిల్ గౌడ్, మానవతా మూర్తి, నేకూరి కిషోర్, దిర్సిపాము ధనలక్ష్మి, మానవతా మూర్తి, కనుమూరు లావణ్య, చిటికల అచ్యుత రామయ్య, లోకారపు వెంకటేశ్వరరావు, చిప్పాడ వెంకన్న, సుంకర నాగదేవి, ఊర్లపు రవి, ఊర్లపు నాగేశ్వరరావు, మీరా ఏలీయా, ముప్పిడి అబ్బులు, దిర్సిపాము రాజేష్, పాల్గొన్నారు. 13వ వార్డులో వైసీపీ నాయకుడు గుడపాటి రాధాకృష్ణ, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ పరిమి సత్తిపండు, ప్రభుదాసు, గంగరాజు, ఆశీర్వాదం పాల్గొన్నారు. అంబేడ్కర్ జయంత్యుత్సవాల్లో రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గురునాథరావు, తహసీల్దార్ కె.స్లీవ జోజి, డిప్యూటీ తహసీల్దార్లు వరలక్ష్మి, రమేష్ పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ పి.భవానీ ప్రసాద్, ఏఈ సంధ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మేకా ఈశ్వరయ్య, బార్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు, బార్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



పంగిడిగూడెంలో విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ద్వారకాతిరుమల: యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. పంగిడిగూడెంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. అందులో 5 టీంలు పాల్గొనగా, సూర్యచంద్రరావుపేట టీమ్ విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేత జట్టుకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు క్రికెట్ కిట్, షీల్డ్‌లను బహుమతులుగా అందజేశారు. కెప్టెన్ పెనుబోయిన అశోక్, వైస్ కెప్టెన్ దూదిపాల నాగరాజును ఆయన అభినందించారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ సభ్యుడు చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, వైస్ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి, బొండాడ వెంకన్నబాబు, కన్నయ్య, మానుకొండ సుబ్బా రావు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, షేక్ భాషా, గుర్రాల లక్ష్మణ్, సర్పంచ్ ప్రత్తిపాటి యోహాను, గుమ్మడి శ్రీను పాల్గొన్నారు.

జిల్లాలో 21 వేల ఇళ్లు గృహప్రవేశాలకు సిద్ధం



నాగిరెడ్డిగూడెంలో జగనన్న ఇళ్ల కాలనీని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

చింతలపూడి: జిల్లాలో 83 వేల జగనన్న ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెంలోని జగనన్న లేఅవుట్‌లో గృహాల నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ నాగిరెడ్డిగూడెం లేఅవుట్‌లో 433 ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టగా వాటిలో 200 పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. మిగిలిన ఇళ్లు కూడా ఈ వేసవి ముగిసేలోపు పూర్తిచేసేలా లబ్ధిదారులను చైతన్యం చేస్తామన్నారు. జిల్లాలో ఇంతవరకు 87 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, పట్టాలు అందించామని, వాటిలో 83 వేల మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టారని అన్నారు. జిల్లాలో ఇంతవరకు 21 వేల జగనన్న ఇళ్లు నిర్మాణాలు పూర్తయి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. జగనన్న అవుట్లలో అంతర్గత రోడ్లు, విద్యుత్, మంచినీరు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణానికి డ్వాక్రా మహిళలకు అదనంగా రూ.35 వేలు రుణంగా అందిస్తున్నామన్నారు. లేఅవుట్లలో గృహనిర్మాణాల వివరాలను ఎమ్మెల్యే ఎలీజా కలెక్టర్‌కు వివరించారు. నాగిరెడ్డిగూడెం లేఅవుట్ ఇళ్ల నిర్మాణ ప్రగతిని కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

గురుకుల పాఠశాల నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

చింతలపూడిలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల భవనాల నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. డా.బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజాతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చింతలపూడిలో నిర్మిస్తున్న అంబేడ్కర్ సంక్షేమ గురుకుల పాఠశాల నిర్మాణానికి రూ.7.5 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. నిర్మాణ పనులను పూర్తి చేసి, ఈ విద్య సంవత్సరం జూన్ నుంచి తరగతులను కొత్త భవనంలో నిర్వహించే దిశగా చర్యలు వేగవంతం చేయాలన్నారు. గురుకుల పాఠశాల పక్కనే 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ట్రైనీ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా పరిషత్ సీఈఓ కె.రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మధుసూధనరావు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఝాన్సీరాణి, ఎంపీడీవో మణికుమారి, డీసీవో వాసవి, ఓ.మణికుమారి పాల్గొన్నారు.

ప్రాంతాలకు పేర్లు మార్పు

జంగారెడ్డిగూడెం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిల్‌సభ్యులు, అధికారులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎగ్జిక్యూటివ్ అథారిటీ ఆదేశాలను అనుసరించి జంగారెడ్డిగూడెం మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం ప్రకారం హరిజనపేట ఏరియాను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నగర్‌గా, హరిజన పేట -1 సచివాలయాన్ని బాబూ జగ్జీవన్‌రామ్ సచివాలయంగా, హరిజన పేట -2 సచివాలయాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంగా పేరు మార్పు చేశారు. ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, కమిషనర్ పి.భవానీ ప్రసాద్, వైస్ ఛైర్మన్లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి అంజి, పట్టణాధ్యక్షుడు పీపీఎస్‌చంద్రరావు, పామర్రు నియోజకవర్గ పరిశీలకులు మండవల్లి విజయసారథి, మేడవరపు సాగర్ గారు, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ప్రారంభించారు.

పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్ పాలన



జంగారెడ్డిగూడెంలో కరపత్రాలు అందజేస్తున్న వైసీపీ పట్టణాధ్యక్షుడు పీపీఎస్ చంద్రరావు



యర్రంపల్లిలో లబ్ధిదారుల ఇంటిముందు స్టిక్కర్ అతికిస్తున్న నాయకులు

జంగారెడ్డిగూడెం: పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని పట్టణ వైసీపీ అధ్యక్షుడు పీపీఎస్ చంద్రరావు తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శుక్రవారంతో ఏడో రోజుకు చేరుకుంది. 13వ వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించారు. వైసీపీ సీనియర్ నాయకులు గూడపాటి రాధాకృష్ణ, ఆర్.శ్రీను, సి.హెచ్.రాంబాబు, నాగబాబు, మహాత్మా, బిక్కు, ఆశీర్వాదం, ఎం.సత్యనారాయణ, రవి, వరప్రసాద్, మనీషా, శ్రావణి, శ్యామల, ఉషారాణి, సాయి, రెహ్మాన్, కీర్తి, జగన్నాథరావు, పాకనాటి శ్రీను, రఫీ పాల్గొన్నారు. 8వ రోజు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ఈరోజు మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి హాజరయ్యారు కన్వీనర్ బత్తిని చిన్న, గెద్దాడ రాజు, బల్ల నాని, జహీర్ సుభాని గృహ సారథులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన

చింతలపూడి: అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలన సాగిస్తున్నారని ఏఎంసీ ఛైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు.చింతలపూడి మండలం, యర్రంపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మొలుగుమాటి నీరజా సుధాకర్, ఎంపీపీ డా రాంబాబు నాయక్, గోపిరెడ్డి పాల్గొన్నారు.